భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

28, అక్టోబర్ 2026, బుధవారం భారత్ సమాచార్

# కిడ్నీ మార్పిడి చికిత్సలో కీలకమైన అంశాలివే: డాక్టర్ మధుసూదన్ రెడ్డి




**భారత్ సమాచార్, నిజామాబాద్ జిల్లా:** కిడ్నీ, ప్రోస్టేట్, మూత్ర సంబంధిత సమస్యలకు అత్యాధునిక వైద్య సేవలతో పాటు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయని యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్, లీనల్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ జి. మధుసూదన్ రెడ్డి తెలిపారు. రోగులు తమ సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి వైద్యులను సంప్రదిస్తే తీవ్ర ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తపడవచ్చని సూచించారు.

బుధవారం నిజామాబాద్ నగరంలోని ప్రగతి నగర్‌లో ఉన్న యశోద మెడికల్ సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. కిడ్నీలో రాళ్లు, ప్రోస్టేట్ గ్రంథి వాపు, మూత్ర సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలని చెప్పారు.

అధునిక వైద్య పరీక్షల ద్వారా వ్యాధులను గుర్తించడంతో పాటు, తక్కువ కోతతో నిర్వహించే శస్త్రచికిత్సా విధానాలు రోగులకు మెరుగైన ఫలితాలను అందిస్తున్నాయని వివరించారు. వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అధునిక పద్ధతులు చికిత్సను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ అవసరమైన రోగుల విషయంలో దాత, కిడ్నీ స్వీకరించే వ్యక్తి ఆరోగ్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలించడం ఎంతో ముఖ్యమని డాక్టర్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స పూర్తయిన తర్వాత కూడా వైద్యుల పర్యవేక్షణలో ఉండటంతో పాటు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం కూడా కీలకమని తెలిపారు.

కిడ్నీ లేదా మూత్ర సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. వ్యాధి తీవ్రత పెరిగిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే, ప్రారంభ దశలోనే సమస్యను గుర్తించి తగిన వైద్యం పొందడం మంచిదని చెప్పారు.

ప్రపంచస్థాయి అత్యాధునిక వైద్య సేవలను సామాన్యులకు సైతం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తమ ఆసుపత్రిలో తక్కువ ధరలకే చికిత్స అందిస్తున్నామని డాక్టర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

© 2026 Bharath Samachar